క్లుప్తంగా

సచివాలయాల తనిఖీ



మందలపల్లి-1 సచివాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ, ఎంపీపీ

గోరంట్ల: కమ్మవారిపల్లి, గంగంపల్లి, మందలపల్లి(ఒకటి) సచివాలయాలను గురువారం ఎంపీడీఓ రఘునాథగుప్త, ఎంపీపీ ప్రమీల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు, మూమెంట్ రిజిస్టర్లను పరిశీలించారు. సిబ్బంది డ్రస్‌కోడ్, సమయపాలన విధిగా పాటించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ హెచ్చరించారు. సర్వేను వంద శాతం నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపీపీ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలన్నారు.

నేడు వాహనాల వేలం

హిందూపురం: స్థానిక సెబ్ పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు వాహనాల వేలం నిర్వహిస్తున్నట్లు సీఐ స్వర్ణలత తెలిపారు. వివిధ కేసుల్లో పట్టుబడిన 11 వాహనాలను ఎన్‌ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ రవి కుమార్ సమక్షంలో వేలం వేస్తామన్నారు. ఆసక్తి గలవారు ఆధార్‌కార్డు జిరాక్సులతో హాజరు కావొచ్చని పేర్కొన్నారు.

ప్రత్యేక హోదా కోసం ట్రైసైకిల్ యాత్ర



ప్రసాద్‌ను అభినందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించి, అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహకారించాలనే డిమాండ్‌తో ఇచ్ఛాపురం నుంచి ఢిల్లీ వరకూ ట్రైసైకిల్ యాత్ర చేపట్టినట్లు దివ్యాంగుడు ప్రసాద్ తెలిపారు. సైకిల్ యాత్ర గురువారం హిందూపురం చేరుకుంది. ఈ మేరకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్న శ్రీకాకుళం నివాసి ప్రసాద్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అభినందించారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాతో పాటు రైల్వేజోన్ ప్రకటించాలని యాత్ర చేపట్టడంతో సాహసోపేతమన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

పరిగి: కొడిగెనహళ్లి మేజర్ పంచాయతీలో అభివృద్ధి పనులకు గురువారం భూమి పూజ చేశారు. గతంలో ప్రాంతానికి డ్రైనేజీ వసతి లేకపోవడంతో వైఎస్సార్‌సీపీ నేత మాలగుండ్ల రవీంద్ర ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ దృష్టికి సమస్య తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సర్పంచ్ శ్రీరామప్ప, వైస్ సర్పంచ్ గిరి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నుంచి కోళ్ల ఫారం వీధి వరకూ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఎంపీటీసీలు మారుతీరెడ్డి, చిక్కన్న, వార్డు మెంబర్లు పద్మ, విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు గఫూర్‌ఖాన్, నాగభూషణ, సెక్రటరీ నారాయణ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

'పంచరత్నాలు' పేదలకు వరాలు



బలిజల సమావేశంలో మాట్లాడుతున్న తిమ్మరాయప్ప

పావగడ: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా జేడీఎస్ అధినేత, మాజీ సీఎం కుమారస్వామి పంచ రత్న ప్రణాళిక ను రూపొందించారని, జేడీఎస్ అధికారం లోకి రాగానే పంచ రత్న ప్రణాళిక అమలు చేస్తామని స్థానిక జేడీఎస్ అభ్యర్థి కేఎం తిమ్మరాయప్ప తెలిపారు. స్థానిక యోగి నారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం నిర్వహించిన బలిజల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచ రత్నాలలో భాగంగా మెరుగైన విద్య, ఆరోగ్య సంపద, రైతు చైతన్యం,యువ నవ మార్గం, మహిళా సబలీకరణ, వసతి ఆసరా పథకాల తో పేదల జీవితాలు బాగు పడతాయన్నారు. కార్యక్రమంలో జేడీఎస్ నాయకులు తిమ్మారెడ్డి, బలరామరెడ్డి, ఈరణ్ణ, గోవిందరాజు, బదరి శ్రీనివాస్, మహాలక్ష్మి ప్రభు, గడ్డం తిమ్మరాజు, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు వెటర్నరీ ఉగ్రప్ప జేడీఎస్‌లో చేరాడు.

ప్రజారంజక పాలనే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యేలు శంకరనారాయణ, డాక్టర్ తిప్పేస్వామి



పెనుకొండ రూరల్: సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ



మడకశిర రూరల్: ఆర్.అనంతపురంలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

పెనుకొండ రూరల్: ప్రజా రంజక పాలన అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శంకర నారాయణ పెర్కొన్నారు. హరిపురం, కురుబవాండ్లపల్లిలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మతోకలిసి ఇంటింటికీ తిరిగి నాలుగేళ్లలో ఆయా కుటుంబలకు ప్రభుత్వం అందించిన లబ్ధిని తెలియజేశారు. స్థానికులు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. వార్డు/గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ప్రజలకు ఇళ్ల వద్దే సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ఎంపీపీ గీతా, ఎంపీడీఓ శివశంకరప్ప, సర్పంచ్ నాగమూర్తి, వైస్ సర్పంచ్ రామాంజనేయులు, మండల కన్వీనర్ నాగలూరు బాబు, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, చెన్నకేశవులు, డీలర్ మారుతి, రాము, పూజారి నాగేంద్ర, కే అంజినేయులు, రవీంద్ర, బొగ్గు నరసింహులు, రత్నాలు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకే ప్రజల మద్దతు

మడకశిరరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పరిపాలనకే ప్రజలు మద్దతు తెలుపుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. ఇంటి వద్దకే సక్రమంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నకే మళ్ళీ మా దీవెనలు అందిస్తామని మహిళలు, లబ్ధిదారులు తెలిపారు. మండలంలోని ఆర్.అనంతపురం గ్రామంలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మళ్లీ జగనన్నను సీఎంగా చేసుకుంటేనే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని గుర్తు చేశారు. మరోసారి ప్రజలను మోసం చేయడానికి చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, సర్పంచ్ అంజినమ్మ, బీసీ సెల్ అధ్యక్షుడు తిమ్మప్ప, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు బాబిరెడ్డి, పంచాయతీ కన్వీనర్లు వెంకటేష్, శివగంగప్ప, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, వైస్ ఎంపీపీలు మూర్తి, శ్రీరామరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, ఎంపీటీసీ లక్ష్మీనరసమ్మ, నాయకులు సత్యనారాయణ, జమ్మానిపల్లి మూర్తి, నర్సేగౌడు,మాజీ ఎంపీపీ బజ్జప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



ఉష్ణోగ్రత సమాచారం

(గరిష్టం)

హిందూపురం	: 35.0
పెనుకొండ	: 38.0
మడకశిర	: 35.0

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

మడకశిరరూరల్: మండలంలోని ఆర్.అనంతపురం సచివాలయం పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు సర్పంచ్ అంజినమ్మ, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు బాబిరెడ్డి తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు. నాయకులు, వలంటీర్లు హాజరై విజయవంతం చేయాలన్నారు.

సోమందేపల్లి: మంచేపల్లి, హుస్సేన్‌పురం గ్రామాల్లో శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ హాజరవుతారన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

ఘనంగా భగీరథ జయంతి



సోమందేపల్లి: నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

సోమందేపల్లి: ఉప్పర కులస్తుల ఆరాధ్య దైవమైన భగీరథ మహర్షి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని కొత్తపల్లి సర్కిల్ వద్ద ఉన్న భగీరథ విగ్రహానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భగీరథ స్ఫూర్తిని నేటి తరాలు ఆదర్శంగా తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఉప్పర కులస్తులకు న్యాయం చేయడానికి నగర కార్పొరేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, నగర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నరసింహప్ప, సర్పంచ్ రామాంజనేయులు, సింగల్ విండో చైర్మన్ కొల్లప్ప, ఉప్పర సంఘం నాయకులు నల్లప్ప, వెంకటరమణ, గోపాల్, ఆది తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ: పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం భగీరథ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్తీక్ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట

పెనుకొండ రూరల్: మండలంలోని మోటువారిపల్లిలో గురువారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. ఆలయంలో ఉదయం ధ్వజస్తంభ ప్రతిష్ట, గణపతి పూజ నిర్వహించారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ హాజరై స్వామికి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగలూరు బాబు, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, నీరుగంటి వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా 'జగనన్నే మా భవిష్యత్'

గుడిబండ: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్ళి ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ

హిందూపురం టౌన్: ఇంటర్ ఉత్తీర్ణులైన బాలికలకు స్థానిక ఎస్‌ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ కోర్సులో ప్రాథమిక శిక్షణ, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లిష్ గ్రామర్, గణితంపై ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రగతి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 చెల్లించి, విద్యార్థినులు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మే 1వ తేదీ నుంచి 45 రోజుల పాటు ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. వివరాలకు 9866876245, 6303432820 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

రైల్వే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

హిందూపురం: రైల్వేరోడ్డు, విడిరోడ్డు వద్ద కాలువ నిర్మాణానికి అడ్డంకులను తొలగించి మురుగు నిల్వ కాకుండా తక్షణం చర్యలు తీసుకోవాలని శానిటరీ అధికారులను మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ ఆదేశించారు. గురువారం రైల్వే రోడ్డు విస్తరణ పనులను పర్యవేక్షించారు. కాలువ నిర్మాణానికి అడ్డంకులు తొలగిస్తే మురుగు నిల్వ సమస్య తీరుతుందన్నారు. అలాగే రైల్వేరోడ్డు విస్తరణ పనులు కూడా వేగవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో టీపీఓ రహిమాన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నెట్టికల్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు తప్పనిసరి

అమరాపురం: అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల ఆధార్ నమోదును తప్పక చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి సూచించారు. గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాల మెయిన్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం జరిగింది. చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అనాథ పిల్లలకు అందించే విశాల్ వాత్సల్యం పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

మండల కన్వీనర్‌కు మాతృవియోగం

మడకశిర(అగళి): అగళి మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మహేంద్ర తల్లి కామక్క(75) గురువారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందింది. ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు అగళికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కన్వీనర్‌ను పరామర్శించారు.

కార్మికులను రెగ్యులర్ చేయాలి

హిందూపురం టౌన్: మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కోరారు. గురువారం స్థానిక ఇందిరా పార్కులో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యూలర్ చేస్తూ సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఏఐటీయూసీ నాయకులు వినోద్‌కుమార్, బాబు, మారుతిరెడ్డి, జబీవుల్లా, ఇస్మాయిల్, వెంకటేషప్ప, చలపతి, ఫక్రుద్దీన్, ఈరప్ప, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో మెరిసిన విద్యార్థులు

రొద్దం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చూపారు. జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఫలితాల్లో పీఎన్ సాయిభార్గవ్ 470 మార్కులకు గాను 438, స్వాతి 440కు గాను 348, రూపశ్రీ 500 గాను 315, హరినాథ్ 500 గాను 367 మార్కులు సాధించారు. సెకండియర్‌లో కార్తిక్ 1000 మార్కులకు 904 మార్కులు, శ్రావణి 1000 మార్కులకు గాను 902, గాయిత్రి 1000 గాను 797 మార్కులు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి చెప్పారు. కేజీబీవీ ఫస్టియర్‌లో నాగలత 470 మార్కులకు గాను 369, గౌతమి 358, నందిని 381 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ నాగరత్నమ్మ చెప్పారు. సెకండియర్‌లో ప్రశాంతి 1000 మార్కులకు గాను 927 మార్కులు, నందిని 1000 మార్కులకు గాను 884, నాగేశ్వరి 861 మార్కులు పొందినట్లు వివరించారు.

77 శాతం ఉత్తీర్ణత

లేపాక్షి: ఇంటర్ ఫలితాల్లో స్థానిక మహాత్మాజ్యోతిబా పూలే ఏపీ గురుకుల కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు ప్రిన్సిపాల్ ప్రసాద్ గురువారం తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 121 మంది విద్యార్థులకు గాను 93 మంది ఉత్తీర్ణులయ్యారు. 77 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వెల్లడించారు. సెకండ్ ఇంటర్‌లో 112 మంది విద్యార్థులకు గాను 100 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో కే.సుధాకర్ 450, బి.సుమంత్ 412, ఉదయ్‌కిరణ్ 448 మార్కులు, చరణ్‌తేజ 430 మార్కులు సాధించారు. ఇంటర్ సెకండియర్‌లో జి.శేఖర్ 953, కే.ఇర్ఫాన్ 846, పి.జ్ఞానేశ్వర్ 934, ఎస్.సంతోష్ 934, సి.గంగాధర్ 912 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

పరిగి: ఇంటర్ ఫలితాల్లో కొడిగెనహళ్లి ఏపీ గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. గొల్ల సంతోష్ (ఎంపీసీ) 986 మార్కులు, బెస్త రామ్‌చరణ్‌తేజ(బైపీసీ) 957 మార్కులు, ఎంఈసీలో రాజావత్ అచ్యుతానందనాయక్‌కు 976 మార్కులు రాగా, హర్షవర్ధన్‌నాయక్ 891 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ఫస్టియర్‌లో దేరంగుల జగన్(ఎంపీసీ) 470కి 452, సాయిపోగు జాకాబ్ జోయెల్(బైపీసీ) 440కి 426 మార్కులు వచ్చాయన్నారు. ఎంఈసీలో పి మదనగోపాల్‌కు 500కు గానూ 481, సీఈసీలో షేక్ మహమ్మద్ ముబారక్‌కు 500కు గానూ 471 మార్కులు వచ్చినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కాగా సెకండియర్ 130 మంది విద్యార్థులకు గానూ 107(82 శాతం) మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. ఫస్టియర్‌లో 114 మందికి గానూ 89(78) మంది పాసయ్యారన్నారు.

ఇంటర్‌లో సత్తా చాటిన పేదింటి బిడ్డ

పెనుకొండ: ఇంటర్‌లో ఓ పేదింటి బిడ్డ తన సత్తా చాటింది. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించింది. వివరాల్లో కెళితే.. పెనుకొండకు చెందిన బోయ నీరజ తండ్రి రామాంజనేయులు పక్షవాతంతో మరణించాడు. అయినా తల్లి పద్మావతి తన కుమార్తె నీరజను కష్టపడి చదివించింది. పెనుకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ చదివింది. బుధవారం వెల్లడైన ఫలితాల్లో 1000 మార్కులకు 970 మార్కులు సాధించి సత్తా చాటింది. నీరజను ప్రిన్సిపాల్ బషీర్ అహ్మద్, అధ్యాపకులు అభినందించారు.

చిలమత్తూరు: ఇంటర్‌లో మండలంలోని టేకులోడు గురుకుల జూనియర్ బాలికల కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. సీనియర్ ఇంటర్‌లో 179 మంది పరీక్షలు రాయగా 169 మంది ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్‌లో 161 మంది పరీక్షలు రాయగా 137 మంది ఉత్తీర్ణులైనట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రమణారెడ్డి పేర్కొన్నారు.

72 శాతం ఉత్తీర్ణత

మడకశిర: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో 72 శాతం ఉత్తీర్ణత సాధించారు.115 మంది విద్యార్థులకు గాను 83 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు.బైపీసీ విద్యార్థిని లిఖిత 966 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. ఎంపీసీ విద్యార్థిని రంజిత 961 మార్కులు సాధించింది. సీఈసీ విద్యార్థిని నవ్య 910 మార్కులు, హెచ్‌ఈసీ విద్యార్థి మహేంద్ర 817 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో 134 మంది విద్యార్థులకు గాను 49 మంది విద్యార్థులు పాసయ్యారు. ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం ఇంటర్‌లో 42 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రామకృష్ణప్ప తెలిపారు. 292 మంది విద్యార్థులకు గాను 124 మంది పాసయ్యారన్నారు. ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో 227 మందికి గాను కేవలం 35 మంది పాసయ్యారు. అలాగే మండలంలోని గుండుమల మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలుర గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్‌లో 85.4శాతం మంది విద్యార్థులు పాసైనట్లు ప్రిన్సిపాల్ మురళీధరరావు తెలిపారు. బైపీసీ విద్యార్థి జనార్దన్‌రెడ్డి 950 మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచారు. ప్రథమ సంవత్సరంలో 90 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

98 శాతం ఉత్తీర్ణత

గుడిబండ: స్థానిక బాలికల గురుకుల కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 85 మంది విద్యార్థులకు గాను 84 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ జ్యోతి గురువారం తెలిపారు. అలాగే ప్రథమ సంవత్సరంలో 105 మంది విద్యార్థులకుగాను 100 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో 947, బైపీసీలో 947, సీఈసీలో 945 మార్కులు సాధించారనారు. ప్రథమ సంవత్సరానికి సంబంధించి ఎంపీసీలో పవిత్ర 451, బైపీసీలో నందీష 418, సీఈసీలో శివమ్మ 473 మార్కులు సాధించారు.

ఆదర్శ పాఠశాలలో..

అమరాపురం: ఇంటర్ ఫలితాల్లో మండలంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. బైపీసీ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో కావ్య 953, దర్శన్ 948 సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 59 మంది పరీక్షలు రాయగా 36 మంది, మొదటి సంవత్సరంలో 63 మందికి గాను 36 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ ఓబళపతి తెలిపారు.



ఇ.ఉదయ్‌కిరణ్(448),జయచరణ్ తేజ (430), బి.సుమంత్(412)



షేక్ మహమ్మద్ ముబారక్(471),జగన్(452),మదనగోపాల్(481)



ప్రశాంతి(927), నాగేశ్వరి(861), నందిని(840)



లిఖిత(966), రంజిత(961),జనార్దన్‌రెడ్డి



సాయిభార్గవ్ (438), జాకాబ్(426) , ఎస్.సంతోష్ (934)



నీరజ (970), సంతోష్(986),అచ్యుతానంద నాయక్(976)



రామ్‌చరణ్‌తేజ(957),హర్షవర్ధన్ నాయక్ (891), శ్రావణి(902),



కావ్య (953), దర్శన్ (948),లీలావతి

మహిళకు తీవ్ర గాయాలు

లేపాక్షి: మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ సమీపంలో గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. చిలమత్తూరు మండలం కోడూరు గ్రామానికి చెందిన నంజమ్మ, ఆమె కుమారుడు సజ్జప్ప హిందూపురం నుంచి సొంత గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళుతున్నారు. అయితే నాయనిపల్లి గ్రామానికి చెందిన టెంకాయలు వ్యాపారం చేసే ఓ వ్యక్తి ఎదురుగా వస్తున్న వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నాడు. ఈ ఘటనలో నంజమ్మ కుడికాలు విరిగింది. స్థానికులు చికిత్స నిమిత్తం ఆమెను హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వైభవంగా రామానుజాచార్యుల జయంతి



రామానుజాచార్యుల చిత్రాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

పావగడ: రామానుజా చార్యుల జయంతి వేడుకలు తాలూకాలోని మంగళవాడ గ్రామం ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం వైభవంగా నిర్వహించారు శ్రీ వైష్ణవ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, తాలూకా వైష్ణవ మహా సభ అధ్యక్షుడు సంపత్ కుమార్, పెమ్మనహళ్లి శ్రీనాథ్, రాజకుమార్, అన్నపూర్ణమ్మ, మోహన్ కుమార్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'ఆపద మిత్ర' ఐడీ కార్డుల పంపిణీ

అమరాపురం: మండలంలోని ఉత్తమ వలంటీర్లకు ఆపద మిత్ర ఐడీ కార్డులను ఎంపీడీఓ మునిస్వామి గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో అందజేశారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో శిక్షణ తీసుకుని ఉత్తమ వలంటీర్లుగా ఎంపికైన సోమశేఖర్, వలస రంగనాథ్, బంగారు పాళ్యం మంజనాథకు ఐడీ కార్డును అందజేశామన్నారు. కార్యక్రమంలో ఏఓ భాస్కర్, కార్యదర్శి ఈరన్న పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

తప్పిన ప్రాణాపాయం

పెనుకొండ: 44వ జాతీయ రహదారిపై పులేకమ్మ ఆలయం ఎత్తు వద్ద రెండు కార్లు ఢీకొన్న ఘటనలో ప్రాణాపాయ తప్పింది. ఎస్ఐ రమేష్‌బాబు సమాచారం మేరకు.. గురువారం మధ్యాహ్నం బెంగళూరు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు అదుపుతప్పి డీవైడర్‌ను ఎక్కి పెనుకొండ మీదుగా పక్క రోడ్డు గుండా బెంగళూరు వైపు వెళుతున్న స్కార్పియోను ఢీకొంది. ప్రమాదంలో వాహనాలు దెబ్బతినగా అందులో ప్రయాణిస్తున్న వారు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఎస్ఐ ఘటనస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

ఆటోనగర్ కమిటీ ఎన్నిక

హిందూపురం: ఆటోనగర్‌లో నివాసమున్న కార్మికులు, మెకానిక్స్ ఇతర వ్యాపారులకు సదుపాయాల కల్పనకు నూతన కమిటీ కృషి చేస్తుందని కమిటీ అధ్యక్షుడు ఇస్మాయిల్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ పాలనలోనే ఆటోనగర్ అభివృద్ధి చెందుతోందన్నారు. గురువారం ఆటోనగర్‌లోని యూనియన్ ఆఫీసు వద్ద జరిగిన సమావేశంలో యూనియన్ పెద్దలు, కార్మికులందరూ ఏకగ్రీవంగా ప్రస్తుతం ఉన్న కమిటీ కొనసాగేలా తీర్మానించారు. ఆటోనగర్ అధ్యక్షుడిగా ఇస్మాయిల్, ఉపాధ్యక్షుడిగా మైనుద్దీన్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా మన్సూర్ అహ్మద్, కోశాధికారిగా మల్లికార్జునబాబు, సహాయ కార్యదర్శులుగా హనిఫ్‌బాషా, రఫీక్, పదిమంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు లైబ్రరీ బ్లాక్ ప్రారంభం

పెనుకొండ: కియా ఇండియా సహకారంతో పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్మించిన లైబ్రరీ బ్లాక్‌ను శుక్రవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభించనున్నట్లు ప్రిన్సిపాల్ నీలం రమేష్‌రెడ్డి గురువారం తెలిపారు. కార్యక్రమానికి కలెక్టర్ అరుణ్‌బాబు, సబ్ కలెక్టర్ కార్తీక్, కియా ఇండియా మోటార్స్ సీఈఓ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

జూన్ 12లోపు పనులు పూర్తి చేయాలి

గుడిబండ: జూన్ 12లోపు అన్ని పాఠశాలల్లో నాడు-నేడు పనులు పూర్తి చూయాలని ఎంఈఓ శ్రీధర్ ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండంలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ నాడు-నేడు రెండో దశ పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేసి వచ్చే విద్యాసంవత్సరం వాటిని ప్రారంభించాలన్నారు. అలాగే ఈనెల 29న అన్ని పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించి విద్యార్థుల మార్కుల జాబితాను అందజేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్టార్టర్, కేబుల్ చోరీ

గోరంట్ల: గుంతపల్లి గ్రామానికి చెందిన రైతు సదాశివారెడ్డి తన వ్యవసాయ బోరు మోటార్ కు అమర్చిన స్టార్టర్, కేబుల్‌ను బుధవారం రాత్రి చోరికి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పెనుకొండ రూరల్: అడదాకులపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రామలింగేశ్వర ఆలయానికి గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ యువనేత గోవర్ధన్ రెడ్డి గురువారం రూ.లక్ష విరాళం అందజేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సేవా గుణం అలవర్చుకోండి

హిందూపురం: విద్యార్థులు సేవాగుణం అలవర్చుకోవాలని బాలాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రప్ప అన్నారు. గురువారం సూగురులో ఎన్ఎస్ఎస్ పోగ్రాం ముగింపు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్లు చంద్రశేఖర్, రామకృష్ణ, నాగేంద్ర, బాలకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

తమలపాకు తోట నరికివేతపై కేసు నమోదు

రొళ్ల: మండల పరిధిలోని ఎల్‌కే పల్లివడ్రహట్టి గ్రామానికి చెందిన రైతు యల్లప్ప సాగు చేసిన తమలపాకు తోటను గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి నరికి వేసిన సంఘటన తెలిసిందే. యల్లప్ప తన పొలంలో 400 వక్క చెట్ల (తోట)లో అంతర పంటగా తమలపాకు తోటను సాగు చేవారు. గుర్తు తెలియని వ్యక్తులు తోటలోకి ప్రవేశించి 400 వక్క చెట్లకు అంటు రూపంలో కట్టిన తమలపాకు తోటను నరికి వేశారు. గురువారం ఏఎస్ఐ బాలాజి తమలపాకు తోటను పరిశీలించారు. బాధిత రైతు ఫిర్యాదు మేరు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెంకటరమణ తెలిపారు.